క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని వన్ టౌన్, టూ టౌన్ పరిధిలోని 11కెవి ఫీడర్ లో చెట్లు తొలగించే పనిలో భాగంగా నేడు ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు డాక్టర్స్‌కాలనీ, రెడ్డికాలనీ, చర్చిరోడ్డు, ఇస్లాం పురం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివే యనున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ కోడిరెక్క రవికు మార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు.

మిర్యాలగూడలో ఇఫ్తార్ విందు


ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

మిర్యాలగూడ : రంజాన్ సందర్భంగా పట్టణం లోని పెద్ద మసీదులో వంటల మేస్త్రి సరాబు ధనుంజయ అండ్ సన్స్ కిరణ్, జగదీష్, సాయి లు ముస్లింలకు మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గుడి పాటి నవీన్, జమ్మియతుల్ అవాం, సమీఖాద్రి, సలీం, ఇలియాస్‌ఖాన్, ఖాజాహ మీదొద్దిన్, అస్లాం, రంగా శ్రీనివాస్, అయూబ్, బొంగరాల మట్టయ్య, నాహీద్, పేలపోలు శ్రీనివాస్‌రావు, గయాస్, ఇస్మా యిల్, జహంగీర్‌అలీ, యూనుస్, కృష్ణ, శివయ్య, సైదారావు, మల్లేష్, వంశీ, ఆరిఫ్, ఆసిఫ్‌అలీ, రిజ్వాన్, సతీష్, హంజఖాద్రి, అయాజ్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్-4 ఈఈ గా సత్యనారాయణ

పెద్దఅడిశర్లపల్లి : ఏఎమ్మార్పీ డివిజన్-4 ఈఈ గా జీజేవి సత్యనారాయణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఈఈగా పని చేసిన జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగ విరమణ చెం దగా గంధవారిగూడెంలో పనిచేస్తున్న సత్య నారాయణ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎమ్మార్పీ ప్రాజెక్టు పరిధిలోని డిస్ట్రిబ్యూటరీల నుంచి నీటి చౌర్యానికి పాల్పడితే చర్యలుంటాయని హెచ్చరించారు.

ఆర్థిక సాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న చేయూత సభ్యులు

డిండి: మండల కేంద్రానికి చెందిన కొప్పు భాగ్యమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం డిండి చేయూత ఆధ్వ ర్యంలో రూ.10 వేలు ఆర్థిక సాయంగా మృతు రాలి కుటుంబ సభ్యులకు యువత అందజే శారు. ఆర్థికసాయం అందజేసిన వారిలో బొల్లే శైలేష్, బాధమోని శ్రీనివాస్‌గౌడ్, ఏటీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యోగా పోటీల్లో బంగారు పతకం


నాగేశ్వర్‌రావును అభినందిస్తున్న గూడూరు నాగేశ్వర్‌రావు

నల్లగొండ టౌన్ : తమిళనాడులోని దిండిగల్ లో నిర్వహించిన 4వ సీనియర్ నేషనల్ యోగాసన మెన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్లేయర్ గూడూరు నాగేశ్వరరావు పాల్గొని బం గారు పతకం సాధించాడు. గౌరీ నాయుడు 4 స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. యోగా పోటీ ల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను మంగళ వారం టీవైఎస్ఎ స్టేట్ ప్రెసిడెంట్ జి. శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, జాయింట్ సెక్రటరీలు రాంరెడ్డి, సతీష్, ఉపా ధ్యక్షుడు రాంచందర్‌రావు, నల్లగొండ సెక్రటరీ రాయనబోయిన శ్రీను, సూర్యప్రకాష్, మేనే జర్ ఆదర్శ్‌రెడ్డి, కోచ్ నగేష్ చేతన్, వినోద్ తదితరులు సన్మానించారు.

అర్హులందరికీ లైసెన్స్‌లు ఇప్పిస్తా

మేళ్లచెరువు : అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్స్‌లు ఇప్పిస్తానని కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. మంగళవారం మేళ్లచెరువు మండలం లోని వెల్లటూరు గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కు మార్‌రెడ్డి సహకారంతో గీత కార్మికుల సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. జనగామ జిల్లాను త్వరలో సర్దార్ పాపన్న గౌడ్ జిల్లాగా పేరు మార్చబోతున్నట్లు, దానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రూపక ల్పన చేస్తున్నట్లు తెలిపారు.

ఎవరికీ పట్టని సమావేశాలు!

- మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధుల డుమ్మా
- అధికారులది సైతం అదే తీరు
- కోరంలేక వాయిదా పడిన సర్వసభ్య సమావేశం


సభ్యులు లేక వెలవెలబోతున్న అనుముల మండల సర్వసభ్య సమావేశం

హాలియా : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు..వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలు..నిధులు ఇతర అంశాలపై ప్రతీ మూడు నెలలకోమారు మం డల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మం డల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తారు. అంతే కాకుండా గ్రామాల అభివృద్ధిలో భాగంగా ప్రభు త్వం అమలు చేస్తున్న ఆయా పథకాలపై చర్చ జరు గుతోంది. ఇక్కడ చర్చించిన అంశాలను అధికారు లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయాలి. కాగా ఇంతటి ప్రాధాన్యత ఉన్న మండల సర్వసభ్య సమావేశానికి అనుముల మండలంలోని ఎంపీటీసీలు, అధికారులు తమకు పట్టనట్టుగా వ్యవహరిస్తూ సభకు గైర్హాజరవుతు న్నారు. ఈనెల 1న అనుముల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు, అన్నీ శాఖల అధికారు లు హాజరుకావాలని మండల ఎంపీడీఓ సుజాత ముందుగానే సమాచారం ఇచ్చారు. అయితే ఈ సమావేశానికి కొద్దిమంది అధికారులు తప్ప ఎంపీ టీలు హాజరుకాక పోవడంతో సభ నిర్వహణకు కోరం లేక ఎంపీడీఓ సుజాత మరుసటి రోజుకు సభను వాయిదా వేశారు. అయితే మంగళవారం అనుముల మండల పరిషత్ కార్యాలయంలో జర గాల్సిన మండల సర్వసభ్య సమావేశానికి ఐదు గురు ఎంపీటీసీలు గైర్హాజరు అయ్యారు. మండల సభకు జెడ్పీటీసీతో పాటు ఏడుగురు ఎంపీటీసీలు, ఒక కోఆప్షన్ సభ్యుడితో కలిసి మొత్తం 9 మంది ప్రజాప్రతినిధులు హాజరు కావాల్సి ఉంటుంది. కానీ మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి కేవలం ఎంపీపీ పేర్ల సుమతిపురు షోత్తంతో పాటు ఎంపీటీసీ ఊర్లగొండ వెంక టయ్య, కోఆప్షన్ సభ్యుడు మున్నా మాత్రమే హాజరయ్యారు. వీరితో పాటు అధికారులు పం చాయతీరాజ్ ఏఈ వెంకట సాయి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేష్, ఎంఈఓ బాలునాయక్, విద్యుత్ ఏఈ బాలునాయక్ ఉన్నారు. దీంతో మండల సభ నిర్వ హణకు కోరంలేని కారణంగా ఎంపీడీఓ సుజాత మరో మారు సమావేశాన్ని 90రోజులకు వాయిదా వేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వ హించే మండల సర్వసభ సమావేశానికి ప్రజాప్ర తినిధులు, అధికారులు సమావేశాలకు డుమ్మా కొడితే ప్రజాసమస్యలు ఎలా పరిష్కారం అవు తాయని మండల ప్రజలు మండిపడుతున్నారు.

సమాచారం ఇస్తున్న పట్టించుకోని వైనం..

మండల సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధు లు, అన్ని శాఖల మండలస్థాయి అధికారులు హాజరుకావాలని ఎంపీడీఓ కార్యాలయం నుంచి సమాచారాన్ని ముందుగానే చేరవేస్తున్నారు. కాగా కొన్ని శాఖల అధికారులు మొక్కుబడిగా హాజరవు తున్నారే తప్ప తమ శాఖల పూర్తి సమాచారాన్ని మాత్రం తేవడం లేదు. మరికొన్ని శాఖల అధికారు లు సమాచారం అందించిన హాజరుకావడం లేదు. ఇంకొన్ని శాఖల అధికారులు ఒక సమావేశానికి వస్తూ వరుసగా రెండు సమావేశాలకు హాజరు కావడం లేదు.

అందరికీ సమాచారం ఇచ్చాం

మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం అందించాం. కొన్ని అనివార్య కారణాలతో కొంతమంది ఎంపీటీసీలు సభకు హాజరు కాలేకపో యారు. కోరం లేని కారణంగా మండల సభను వాయిదా వేశాం.

– కొర్లపాటి సుజాత, ఎంపీటీసీ అనుముల

గుడుంబా అమ్మితే కఠిన చర్యలు తప్పవు


మంగళితండాలో సారా తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

త్రిపురారం : గ్రామల్లో గుడుంబా అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని ఎస్టీఎఫ్ సీఐ శ్రీదర్ అన్నారు. మంగళ వారం హాలియా ఎక్సైజ్ పరిధిలో ఎస్టీఎఫ్ హైద రాబాద్, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ న ల్లగొండ, ఎస్‌హె చ్‌ఓ మిర్యాలగూడ, ఎస్‌హెచ్‌ఓ హాలియా సంయు క్తంగా మండలంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పెద్ద దేవులపల్లిలో సారా అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని 50లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. మంగళి తండాలో ఒక్క వ్యక్తి నుంచి 10 లీటర్ల సారా, సామాగ్రిని గుర్తించి స్వాధీనం చేసుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుం డుంబా తయారీకి ఉపయోగించే బెల్లం తయారీ అమ్మకం వ్యాపారులపై, సారా తయారీ దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ నల్లగొండ ఏఈ కిషన్ నాయక్, సీఐ జిలాని బేగం, మిర్యాల గూడ ఎస్‌హెచ్‌ఓ మహేశ్వర్ రెడ్డి, ఎస్ఐ సంపత్, లావణ్య, రాఘవేంద్ర పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి


రైతునేస్తం కార్యక్రమంలో పాల్గొన్న ఏడీఏ, రైతులు

దేవరకొండ : రైతులు సంబంధిత వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని దేవరకొండ ఏడీఏ శ్రీలక్ష్మి అన్నారు. దేవరకొండ మండల పరిధిలోని కొండభీమనపల్లి రైతు వేదిక లో మంగళవారం నిర్వహించిన రైతునేస్తం కార్యక్ర మంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సంద ర్భంగా సాగులో రైతులు పాటించాల్సిన మెళకువ లపై అవగాహన కల్పించారు. రైతునేస్తం కార్యక్ర మంలో భాగంగా సమగ్ర పోషక, యాజమాన్యపు పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నేరుగా శాస్త్రవేత్తలు, ఆదర్శ రైతులు వ్యవసాయం లో తక్కువ దిగుబడిలో అధిక లాభాలు గడిం చడం, అంతర పంటల సాగు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ పరిధిలోని ఏఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం


మాట్లాడుతున్న శ్రీనివాస్, బాలునాయక్

అడవిదేవులపల్లి : పార్లమెంటు ఎన్నికల్లో కుం దూరు రఘువీర్‌రెడ్డికి రికార్డు స్థాయిలో మెజార్టీ తీసుకువస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బాలునాయక్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో లీగల్ సెల్ చైర్మన్ కంచుకొమ్ముల శ్రీనివాస్, నాయకులు బండి నాగే శ్వర్‌రావు, బండి నర్సింహ్మారావు, నక్క వెంకటే శ్వర్లు, రమావత్ దస్రు, లాలునాయక్, మూడావత్ సిపాయినాయక్, ధన్యానాయక్, సత్రానాయక్, హరీష్, గోపగాని హన్మంతు, మల్లికార్జున్, చిరం జీవి, రామాంజనేయులు, హేము, లచ్చు, అశోక్, బంగారు, అజయ్ పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు నివాళి


మిర్యాలగూడ టౌన్ : పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


దేవరకొండ : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని మంగళవారం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సాగర్ రోడ్డు లోని పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పాగుల సైదులు మాట్లా డుతూ పీడిత వర్గపోరాటయోధుడు, గొల్కొండ కోటపై బహుజన జెండాను ఎగురవేసిన మహోన్న తుడు పాపన్నగౌడ్ అన్నారు. ఆయన విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసి ప్రభుత్వం అధికారి కంగా వర్ధంతి, జయంతులను నిర్వహించాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యద ర్శి కర్నాటి శివరామకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుణగంటి వెంకన్న, బీసి సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, డివిజన్ నాయకులు మురశియాదవ్, గాలి శ్రవణ్ గౌడ్, రవి గౌడ్, నాగరాజు గౌడ్ తదితరులున్నారు.

బహుజనులకు అండగా నిలిచిన మహనేత

గుర్రంపోడు : బహుజనులకు అండగా నిలిచిన మహనేత సర్దార్ పాపన్నగౌడ్ అని గౌడ సంఘం నాయకులు అన్నారు. మంగళవారం పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజలను దోచుకుంటున్న వారికి ఎదురొడ్డి నిలిచిన సాహస శీలి పాపన్నగౌడ్ ఆశయసాధనకు కృషిచే యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఐతగోని వెంకటేశం గౌడ్, రావుల సైదులు గౌడ్, నాయకులు వడ్డగోని రాంబాబు గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్, రావుల కల్యాణ్ గౌడ్, శంకర్ గౌడ్, వడ్డగోని శ్రీశైలం గౌడ్,శంకర్, లింగయ్య పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం పోరాడాలి

దేవరకొండ : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌ను ఆద ర్శంగా తీసుకొని బహుజనులందరూ ఏకమై రాజ్యా ధికారం కోసం పోరాడాలని తెలంగాణ గౌడ, గీత సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం దేవర కొండ మండల పరిధిలోని తాటికోల్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్ర కి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో చొల్లేటి భాస్కరాచారి, విజయ్‌గౌడ్, కాటం గౌడ్, రేణుగౌడ్, వీరయ్యగౌడ్, తిరుపతయ్య గౌడ్, లాలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


గుర్రంపోడు : పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న గౌడ సంఘం నాయకులు

మాదిగలను మోసం చేస్తున్న మందకృష్ణ


సమావేశంలో మాట్లాడుతున్న పోకల కిరణ్‌మాదిగ

మిర్యాలగూడ : 30ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పక అధ్యక్షుడు మందకృష్ణ వర్గీకరణ పేరుతో మోసం చేస్తున్నారని టీఎమార్పీఎస్, ఎస్టీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పోకల కిరణ్‌మాదిగ అన్నారు. మంగళవారం ఆయన దామరచర్ల మం డల కేంద్రంలో మాట్లాడుతూ దేశంలో ప్రధానమం త్రి నరేంద్రమోదీ బహుజన, అణగారిన వర్గాలకు రాజ్యాధికారాన్ని దూరం చేస్తున్నారన్నారు. అలాం టి బీజేపీకి మందకృష్ణమాదిగ వత్తాసు పలకడం దారుణమన్నారు. కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికి మం డలంలో భారీ మెజారిటీ వచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలెపల్లి ఉదయ్‌కుమార్, పోకల రవి, పోకల కిరణ్‌మాదిగ, ధీరావత్ మోహన్‌నాయక్, పొదిల శ్రీనివాస్, ఆకారపు గోపాల్, ఆలంపల్లి వసంత్, నాగునాయక్, జానునాయక్, దేవుండ్ల నాగయ్య, గుడికంట్ల రాజు, చింతపాకల రవి, రమేష్, సుధాకర్ పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలి


మాట్లాడుతున్న ఎంపీపీ ప్రతాపరెడ్డి

పెద్దఅడిశర్లపల్లి : గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి అన్నారు. మంగళవారం పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమ న్వయంతో పనిచేసి మండలంలో నెలకొన్న సమస్య లను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అం తకుముందు నిర్వహించిన సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు సమస్యలను సభ దృష్టికి తీసుకు రాగా అధికారులు తమ ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మణిపాల్‌రెడ్డి, ఎంపీ డీఓ చంద్రమౌళి, ఎంపీటీసీలు, అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

కళాభారతి పేరు మార్చాలని ఆర్డీఓకు వినతి


ఆర్డీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ : మినీ రవీంద్రభారతిగా పిలవబడు తున్న కళా క్షేత్రానికి ఎలాంటి తీర్మాణాలు లేకుండా, అధికారుల అనుమతి పొందకుండా కేసీఆర్ కళాభారతిగా నామకరణం చేయడం తగదని వెం టనే పేరు మార్పునకు చర్యలు తీసుకోవాలని కాం గ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆర్డీఓ జి.శ్రీనివాస్‌రావుకు ఈ మేరకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కాంట్రాక్టర్ అత్యుత్సాహంతో తనకు నచ్చిన రీతిలో కేసీఆర్ కళాభారతిగా నామకరణ బోర్డు ఏర్పాటు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. గతం లో అప్పటి కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి దివం గత సూదిని జైపాల్‌రెడ్డి కళాభారతి నిర్మాణానికి రూ.2కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున రాజకీయ నాయకుల పేర్ల మీద కళాక్షేత్రాలు ఉండకూడదని వెంటనే తొలగింపుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆయన కార్యకర్తలతో నిర్వ హించిన సమావేశంలో మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి లక్ష మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, జావెద్, నాయకులు ఆలగడప గిరిధర్, పాతూరు ప్రసాద్, ఆరిఫ్, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

చిన్నారులకు పలకలు బహూకరణ

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని అంగన్ వాడీ కేంద్రాలకు మంగళవారం స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ ఉపేందర్ కుమారుడు వినాన్షణ్ముఖ్ పుట్టిన రోజు సందర్భంగా చిన్నారులకు పలకలు, బలపా లను బహూకరించారు. అదే విధంగా మండలం లోని కొత్తనందికొండ గ్రామంలోని అంగన్‌వాడీ కేం ద్రంలో సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, అంగన్ వాడీ టీచర్లు మాధవి, వినోదలతో పాటు గర్భిణీ లు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

న్యాయవాదులు పదవికి వన్నె తేవాలి


కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న అధ్యక్షుడు రామిరెడ్డి

హుజూర్‌నగర్ : బార్ అసోసియేషన్‌కు ఎన్నికైన న్యాయవాదులు ఆ పదవికి వన్నె తేవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి కోరారు. హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఉపా ధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు, కోశాధికారి బానోతు సురేష్ కుమార్‌ల చేత మంగళవారం పట్టణంలోని బార్ అసోసియేషన్ హాల్‌లో ఆయన ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్‌లో న్యాయ స్థానాల పెంపు, న్యాయస్థానాలలో తగిన మౌలిక వసతుల కల్పన, సిబ్బందిని సమకూర్చటం, న్యాయవాదుల సంక్షేమానికి తమ కార్యవర్గం చిత్త శుద్ధితో పనిచేస్తుందని అన్నారు. న్యాయవాదులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చిన తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి పక్షాన నిలబడతానని చెప్పారు. అనంతరం వారిని పలువురు న్యాయ వాదులు, స్థానికులు శాలువాలు, గజమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నట్టి సత్య నారాయణ, అంబటి శ్రీనివాసరెడ్డి, చనగాని యాదగిరి, నాగేష్ రాథోడ్, రవికుమార్, రామ లక్ష్మారెడ్డి, నారాయణరెడ్డి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా శ్రీకాంత్



నల్లగొండ రూరల్: బీజేవైఎం జిల్లా కార్య దర్శిగా మేళ్లదుప్పలప ల్లి గ్రామానికి చెందిన నందిపాటి శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈమేరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంగూరి రాఖీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీలో యువ నాయకత్వాన్ని తయారు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

సుదర్శన్ మృతి తీరని లోటు

రామగిరి(నల్లగొండ): ప్రముఖ చిత్రకారుడు రంగ స్థల నటుడు పి.సుదర్శన్ అకాల మరణం రంగస్థల రంగానికి తీరని లోటు అని కోమలి కళాసమితి సభ్యులు అన్నారు. నల్లగొండలో మంగళవారం సుదర్శన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కోమలి కళా సమితి గౌరవ అధ్యక్షుడు పి.రఘుపతి, కార్యదర్శి ఎం.ఎల్.నరసింహరావు, ఉపాధ్యక్షుడు జి.ఎల్.కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.భాస్కర్, శీలం భద్రయ్య, జయప్రకాశ్, ఎం.శ్రీకాంత్, రఘు భరత్, విజయ్‌వర్మ, రవివర్మ, జగన్నాథ్‌కుమార్, జి.వీరయ్య, కె.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

నల్లగొండ: పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో అమరవీరుల స్తూపం వద్ద నల్లగొండ పట్టణ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం దాసి సుదర్శన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు కంభంపాటి రవి మాట్లాడుతూ జాతీయ అవార్డు గ్రహీత, ఆధునిక చిత్రకారుడు సుదర్శన్ సేవలు చిరస్మరణీయమ న్నారు. కార్యక్రమంలో దాసపత్రి జనార్దన్, నాగ రాజు, సామల వెంకటేశ్వర్లు, సంగు రాంప్రసాద్, కోట శ్రీనివాస్, విజయ్, బెజ్జంకి రవి, సాయి, చైతన్య, రమేష్, రంజిత్‌రెడ్డి, పాల్గొన్నారు.


సుదర్శన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం యాదయ్య

గుర్రంపోడు : రైతులకు మద్దతు ధర దక్కేలా ప్రభు త్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రా లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ ఏపీఎం వి. యాదయ్య అన్నారు. మంగళవారం మండలంలో కాచారం, చామలోని బావి గ్రామాల్లో కేంద్రాలను ఆయన ప్రారంభించారు. రైతులు ధాన్యాన్ని శుభ్రపర్చి మట్టి తాలు లేకుండా కేంద్రా లను తీసుకొనిరావాలన్నారు. కొప్పోలు గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలోని కేంద్రాన్ని డిప్యూటీ తహ సీల్దార్ ఫరుద్దీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఐకేపీ, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మర్రిగూడ: బ్రాహ్మణుల అభివృద్ధి కోసం రాష్ట్రంలో ధార్మిక పరిషత్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్ర వీణ బాలసుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం బ్రాహ్మణ సంఘం నాయకులు లోక వెంకటశర్మ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి నూతన పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులు అన్ని రకాలుగా వెనుకబాటుకు గురవుతున్నారని, ఏకతాటిపై ఉండి హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యా శక్తి పీఠం వ్యవస్థాపకుడు నారాయణచక్రవర్తి, రాష్ట్ర న్యాయ సలహాదారులు అనిల్‌కుమార్, అనంతగిరిశర్మ, చిరువెల్లి ప్రవీణ్‌శర్మ, మాడ పాపయ్యశర్మ, వేమవ రపు వెంకటశర్మ, భాస్కర్‌శర్మ, పాల్గొన్నారు.

వైభవంగా నారసింహుడి నిత్యకల్యాణం


నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని మంగళ వారం అర్చకులు వేదమంత్రాలతో అత్యంత వైభ వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం లో సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, నిత్య హోమం పూర్తిగావించి శ్రీస్వామి అమ్మవార్లను నూతన పట్టు వస్త్రాలతో వధూవరులుగా అందం గా ముస్తాబు చేసి ఎదుర్కోళ్ల మహోత్స సంవాదం రసవత్తరంగా రక్తిగట్టించారు. అదేవిధంగా కల్యా ణతంతులో భాగంగా విశ్వక్సేనారాధన, పుణ్యాహ వచనం, రక్షాభంధనం, రుత్విగ్వరణం, పంచగవ్య ప్రాశన, మధుపర్కపూజ, మాంగల్యధారణను నిర్వ హించారు. కాగా క్షేత్రపాలకుడైన శ్రీఆంజనేయస్వా మికి తమలపాకులతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో నవీన్‌కుమార్, అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యు లు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యు లు, లక్ష్మీనరసింహమూర్తి, ఫణిభూషణ మం గాచార్యులు, ఆంజనేయాచార్యులు పాల్గొన్నారు.

జన జాతర సభను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి : హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఈనెల 6న నిర్వహించే జన జాతర సభను విజయ వంతం చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ తుక్కుగూడలో నిర్వహించే ఈ సభకు ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీప్‌దాస్ మున్షీ, సీఎం రేవంత్‌రెడ్డిలు హాజరుకాను న్నట్లు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం నుం చి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి విజయ వంతం చేయాలని కోరారు. ఆయన వెంట కాంగ్రె స్ పార్టీ నాయకులు వేమన్‌రెడ్డి, వేణుధర్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, యాదగిరి, కైసర్‌ఖాన్, అందుగుల ముత్యాలు, రవినాయక్, సురేష్ తదితరులున్నారు.